ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 30
సంచిక : 150
పేజీలు : 3
శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ధైర్యసాహసాలకు మారుపేరు చత్రపతి



● బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి

**టి మీడియా , ఫిబ్రవరి 19,మణుగూరు :** భారతీయ పరాక్రమానికి ధైర్య సాహసాలకు నిలువుటద్దం స్వరాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ అని బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజు జయంతివేడుకలను గురువారం పట్టణంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ ఏరియాలో చత్రపతి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి సింగారం సర్పంచ్ మాధవరావు. బిజెపి నాయకులు పొడియం బాలరాజు. పున్నం బిక్షపతి, లింగంపల్లి రమేష్, మెరుగు రవీందర్ నాథ్ శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జై భవాని జై శివాజీ అంటూ

మిగతా 3లో

## విద్యుత్ సంస్థలో అవినీతిపై
# ప్రభుత్వం ఉక్కుపాదం

● 8 మంది ఇంజనీర్ల సస్పెన్షన్

**టి మీడియా, ఫిబ్రవరి 19, హైదరాబాద్** : దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో మొత్తం 8 మంది ఇంజనీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. విజిలెన్స్ విచారణలో అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఈ చర్యలు తీసుకుంది. ఈ ఘటన విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజలకు సేవలందించే కీలక విభాగంలో అవినీతి చోటుచేసుకోవడం ఆందోళనకరంగా మారింది.

**అవినీతిపై ఫిర్యాదులు.**

విద్యుత్ శాఖలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలపై కొంతకాలంగా అనేక ఫిర్యాదులు అందాయి. మొత్తం 150కు పైగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో.. విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా అధికారులు పలు ఆధారాలను సేకరించారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి సంబంధిత ఇంజనీర్ల పాత్రను గుర్తించారు. ఈ విచారణలో అవినీతి జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి.

**డిజిటల్ మార్గాల్లో లంచాల స్వీకరణ.**

విజిలెన్స్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇంజనీర్లు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా లంచాలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా నగదు రూపంలో జరిగే లంచాల స్థానంలో డిజిటల్ చెల్లింపులను ఉపయోగించడం గమనార్హం. సేవలు అందించేందుకు, ఫైళ్లను త్వరగా పరిష్కరించేందుకు, కొత్త కనెక్షన్లు ఇచ్చేందుకు 8 మంది అధికారులు లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డిజిటల్ చెల్లింపుల ద్వారా జరిగిన లావాదేవీలను అధికారులు సాంకేతికంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. సస్పెండ్ అయిన వారిలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు (ఏఈఈలు), అసిస్టెంట్ ఇంజినీర్లు , సబ్ ఇంజినీర్లు ఉన్నారు. మొత్తం 8 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. వారిపై మరింత శాఖాపరమైన విచారణ కూడా చేపట్టే అవకాశం ఉంది.

**ప్రభుత్వం కఠిన వైఖరి**

అవినీతి విషయంలో తెలంగాణ సర్కార్ కఠిన వైఖరి అవలంభిస్తోంది. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అవినీతికి




పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కేసులో మరికొందరి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విద్యుత్ శాఖలో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచాలు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అవినీతి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు.

## బీటీపీఎస్ ఎదుట కాంట్రాక్టు కార్మికుల ధర్నా

● ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్

**టి మీడియా , ఫిబ్రవరి 19,మణుగూరు :** ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో మణుగూరులోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) ప్రధాన గేటు ఎదుట బుధవారం ఆరు గంటలపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి మాట్లాడుతూ సంస్థలో జీవో నెంబర్ 11, 60 అమలు చేయాల్సి ఉండగా.. అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆరోపించారు.బీటీపీఎస్‌లో కార్మిక చట్టాల ఉల్లంఘనకు పాల్పడుతున్నారని, ప్రతీ నెల మొదటి వారంలో వేతనాలు చెల్లించాలనే నిబంధన ఉన్నప్పటికీ దానిని ఉల్లంఘిస్తున్నారని




మండిపడ్డారు. సంస్థ యాజమాన్యం కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ.. కార్మికులకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సీఈ బిచ్చన్నకు వినతిపత్రం అందించారు. దీనికి స్పందించిన ఆయన..

మిగతా 3లో

## క్యాంటీన్ లేదు ఫీడర్ క్యాంటీన్ రాదు

● టీ, -అల్పాహారం కోసం ఉద్యోగుల ఇబ్బందులు

**టి మీడియా , ఫిబ్రవరి 19,కొత్తగూడెం :** కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెప్పడం మాటల్లో సులభమే. కానీ ఆ మాటలు కార్యరూపం దాల్చాలంటే ఫైళ్ల మార్పిడి, నోట్ల జత, ఒక అధికారి నుండి మరొక అధికారి వరకు తిరిగే ప్రక్రియలోనే నెలలు గడుస్తున్నాయి. ఫుట్‌బాల్ పోటీలు, ఇతర కార్యక్రమాలకు కోట్లు ఖర్చు చేసే సింగరేణి యాజమాన్యం ఉద్యోగుల కనీస అవసరమైన క్యాంటీన్ విషయంలో మాత్రం ముందడుగు వేయడంలో వెనుకంజ వేస్తోందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం ఏరియా పరిధిలోని వెంకటేష్ ఖని ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా పాత జీఎం కార్యాలయాన్ని నూతన జీఎం కార్యాలయానికి మార్చారు. పాత కార్యాలయం వద్ద ఉన్నప్పుడు ఫీడర్ క్యాంటీన్ ద్వారా (గని వద్ద తయారైన అల్పాహారం) ఉద్యోగులకు ఉదయం టీ, అల్పాహారం అందించేవారు. నూతన జీఎం కార్యాలయం పాత కార్యాలయం నుండి సుమారు 3 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో పద్మావతి గని నుండి వచ్చే ఫీడర్ క్యాంటీన్ సేవలు నిలిచిపోయాయి. ఫలితంగా జీఎం కార్యాలయంలో పనిచేసే సుమారు వంద మంది ఉద్యోగులు టీ, అల్పాహారం వంటి



ప్రాథమిక సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. అధునాతన సౌకర్యాలతో జీఎం కార్యాలయం నిర్మించామని చెప్పుకునే అధికారులు, ఉద్యోగుల కనీస అవసరమైన క్యాంటీన్ గురించి ఆలోచించలేదా? అని కార్మికులు ప్రశ్నిస్తున్నారు.

మిగతా 3లో



## చింతపల్లిని టూరిజంగా మారుస్తాం

● జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్



**టి మీడియా , ఫిబ్రవరి 19,ఖమ్మం రూరల్:** ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం లోనీ చింతపల్లి గ్రామం అంటే నే కొద్ది రోజులు గా వార్తల్లో చక్రేలు కొడుతున్న గ్రామం గా పేరుగంచుతుంది ఎక్కడి సైబీరియా ఎక్కడ చింతపల్లి ఎక్కడో రష్యా లోని సైబీరియా అనే ప్రాంతం నుండి ఇండియా లోని తెలంగాణ రాష్ట్ర ఖమ్మం లో ఉన్న చింతపల్లి అనే మారుమూల గ్రామంలోకి ఎర్ర బోలు అను అరుదైన కొంగలు ప్రతి సంవత్సరం డిసెంబర్ చివరి న వచ్చి తిరిగి జూన్ నెలలో చివరి లో వాటి సంతానం తో సైబీరియా కి తిరిగి ప్రయాణం చేయడం జరుగుతుంది వాటి రాకను ఆ గ్రామ ప్రజలు తమ అదృష్టం గా పంటలు బాగా పండుతాయని బహించేవారు అయితే ఈవిధంగానే కొన్ని సంవత్సరాలు జరుగుతుంది కానీ కొన్ని సంవత్సరాలుగా ఈ జాతి ఆ గ్రామం కి మొఖం చాటుతున్నాయి కారణం ఆ గ్రామం ఇంకో జాతి ఐన కోతులు సంచారం చేస్తూ కొంగల యొక్క గుడ్ల ను గుడులను చెదరగొట్టి సైబీరియా కొంగలు ఆ గ్రామం కి మొఖం చాటేలా చెయ్యడం తో గత ఐదు సంవత్సరాలుగా సైబీరియా కొంగలు ఆ గ్రామం కి రావటం మనుకున్నాయి తిరిగి ఈ సంవత్సరశీ డిసెంబర్ నెలలో రావటం తో ఆ గ్రామం లో పండుగా వాతావరణం ఏర్పడింది ఇది తెలుసుకున్న ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వెంటనే ఆ గ్రామం నీ చేరుకొని కోతుల నుండి వాటి నీ సంరక్షణ కోసం వెంటనే చర్యలు తీసుకుంటామని ఎప్పటిలాగే ఒక గార్డ్ ను ఏర్పాటు చేసి వాటి సంతతి నీ అభివృద్ధి చెందేలా కార్యాచరణ మొదలుపెడతామని ఆ గ్రామ సర్పంచ్ తో గ్రామ ప్రజల సమక్షంలో చెప్పటం జరిగింది, ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఫారెస్ట్ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ ఖమ్మం డివిజనల్ అధికారి కృష్ణ ప్రసాద్, కూసుమంచి రేంజర్ అధికారి డి శ్రీనివాస్ డిప్యూటీ రేంజర్ అధికారి కేవీ రామరావు సెక్షన్ అధికారి జూ ధనియాన్ బీట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు చింతపల్లి సర్పంచ్ అరెంపుల మరియమ్మ ఉప సర్పంచ్ సుదగాని విజయలక్ష్మి

మిగతా 2లో



## ఏసీపీని కలిసిన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్

**టి మీడియా, ఖమ్మం రూరల్:**
ఏదూలపురం మున్సిపాలిటీ లో నూతన చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన పోకబతిని అనిత ,వైస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తమ్మినేని నవీన్ .. సహచర కౌన్సిలర్లతో కలిసి రూరల్ ఏసీపీ ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .ఎదులాపురం మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. అలాగే,మున్సిపాలిటీ పరిధిలో శాంతిభద్రతలపరిరక్షణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.ప్రజా సేవతో పాటు, ప్రశాంత వాతావరణం కోసం పోలీసు శాఖకు ఎల్లప్పుడూ మా మద్దతు ఉంటుందని నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



## కారేపల్లిలో ఘనంగా ఎంపీ రఘురామ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**టీ మీడియా, ఫిబ్రవరి 19, సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, రామసహాయం రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలను కారేపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. సింగరేణి, భాగ్యనగర్‌తండా సర్పంచులు మేదరి వీరప్రతాప్, బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో లెవనెత్తుతూ ఎంపీ రఘురాంరెడ్డి పరిష్కార మార్గాన్ని చుపుతున్నారన్నారు. డోర్నకల్ –భద్రాచలం రోడ్(కొత్తగూడెం) రైలు మార్గంలో రైళ్ల పునరుద్దరణ, హాల్టింగ్ వంటి సమస్యలకు పరిష్కారం చూపారన్నారు. ఖమ్మం జిల్లా ప్రజల అభివృద్ధి, సమస్యలపై పార్లమెంట్ ప్రస్తావిస్తున్న ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు, సురేందర్ మనియార్, అడ్డగోడ ఐలయ్య, దారావత్ వినోద్ నాయక్, తాజుద్దీన్, అదేర్ల రాములు, చాంద్ పాషా, వాంకుడోత్ గాంధీ, ఎస్‌కె.షఫీ, యాకూబ్, గడ్డమీది రామారావు, జావీద్, రాజశేఖర్, అజాం, సిక్కీ, రియాజ్, సోనూ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## బోటితండా ఉపసర్పంచ్‌కు సర్పంచ్ అధికారాలు

### వార్డు సభ్యురాలు మంగికి జాయింట్ అథారిటి

**టీ మీడియా, ఫిబ్రవరి19, సింగరేణి(కారేపల్లి) :** కారేపల్లి మండలం బోటితండా సర్పంచ్ గా ఎన్నికైన భూక్యా తులిశ్యా అనారోగ్యంతో మృతి చెందటంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో ఉపసర్పంచ్ బాదావత్ మంగీలాల్ కు సర్పంచ్ అధికారాలు కల్పించారు. ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్ గురువారం కలెక్టర్ ఉత్తర్వులను ఉపసర్పంచ్ బాదావత్ మంగీలాల్‌కు అందజేశారు. చెక్ పవర్‌లో జాయింట్ సిగ్నేచర్ గా 6వ వార్డు సభ్యురాలైన బానోత్ మంగికి పాలకవర్గం తీర్మానం అనుసరించి అధికారం కల్పించారు. ఈసందర్భంగా ఎంపీవో మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నిక నిర్వహించే వరకు కలెక్టర్ ఆదేశాల మేరకు సర్పంచ్, చెక్ పవర్ సిగ్నేచర్ అధికారులను బాదావత్ మంగీలాల్, బానోత్ మంగీ లు నిర్వహించటం జరుగుతుందన్నారు.

## చింతపల్లిని టూరిజంగా మారుస్తాం

మాజీ సర్పంచ్ తోట జగన్ , ముత్యం కృష్ణారావు పెద్దలు తోట శ్రీను వాసురావు ,కొత్తపల్లి రాంబాబు తోట మహేష్ ,చేపల రాకేష్ సుదగాని హనుమంతరావు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఐటిఐ కళాశాల పనులను ప్రారంభించాలి ఎంపీడీవో కు వినతి పత్రం

**టీ మీడియా ,ఫిబ్రవరి 19, తిరుమలాయపాలెం:**తిరుమలాయపాలెం మండల కేంద్రం లో ఎన్నో పోరాటాల ఫలితంగా ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ సాగిన పోరాటాల ఫలితంగా ఐటిఐ కళాశాల మంజూరు చేయడం జరిగింది. కళాశాల మంజురయి సంవత్సరం గడుస్తున్నప్పటికీ నేటి వరకు పనులు ప్రారంభించకపోవడం దారుణమని వెంటనే మండల కేంద్రంలో రోడ్డు పక్కన స్థలంలో ఐటిఐ కళాశాల పనులను ప్రారంభించాలని కోరుతూ ఎండిఓ గారికి సిపిఎం వినతిపత్రం అందించడం జరిగింది. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో అన్ని మండలాలలో పనులు వేగవంతంగా జరుగుతున్న తిరుమలాయపాలెం మండలానికి వచ్చేసరికి మంజూరైన పనులు కూడా ప్రారంభించడం లేదని తిరుమలాయపాలెం మండలం పట్ల ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్ని మండల కేంద్రాలలో మంజూరైన పనులు వేగంగా సాగుతున్న తిరుమలాయపాలెం మండలంలో మాత్రం పనులు చేయటంలో పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు ఐటిఐ కళాశాల పనులు ఇప్పుడు ప్రారంభిస్తేనే వచ్చే విద్యా సంవత్సరం వరకు అయినా విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని దీనికి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకొని పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు మండల కేంద్రంలో మంజూరైన మాతా శిశు కేంద్రం హాస్పిటల్ పనులు కూడా ప్రారంభం



కావట్లేదని ఇప్పటికైనా మంత్రి చొరవ తీసుకొని పండ్లు ఏ విధంగా చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తుళ్లూరు నాగేశ్వరావు పాండవుల నాగేశ్వరావు కొమ్ము నాగేశ్వరరావు బాలాజీ వెంకన్న నిర్మలరావు నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## డిష్ ఆపరేటర్ కుటుంబానికి నేతల ఆర్థిక సాయం

### కుటుంబానికి అండగా ఉంటామని భరోసా

**టీ మీడియా, ఫిబ్రవరి19,సింగరేణి(కారేపల్లి):**డిష్ కేబుల్ అమర్చుతూ విద్యుద్ఘాతంతో కారేపల్లికి చెందిన కేబుల్ ఆపరేటర్ జూపల్లి లాలయ్య ఇటివల మృతి చెందాడు. కేబుల్ ఆపరేటర్ సంస్మరణ కార్యక్రమం గురువారం జరిగింది. ఆ కార్యక్రమానికి హాజరైన సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాఫ్(టోనీ), కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావులు లాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆ కుటుంబానికి తక్షణ సాయంగా చేరో రూ.5వేలు చొప్పున రూ.10వేలు అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ల ద్వారా ప్రభుత్వం ద్వారా మరింత సాయం అందించటానిక కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అందరితో కలివిడిగా ఉంటూ ప్రతి ఇంటికి పరిచయస్తుడైన లాలయ్య మృతి కుటుంబానికి తీరని లోటన్నారు. ఈకార్యక్రమంలో 10వ వార్డు సభ్యులు షేక్ సర్దార్, నాయకులు మల్లెల నాగేశ్వరావు. షేక్ తాజుద్దీన్, జూపల్లి కృష్ణ, తోగర శ్రీను, ఆదేర్ల రామారావు. జూపల్లి వెంకన్న, అదెర్ల అంజయ్య. ఎస్‌కే షఫీ, మతిన్, తులసి మొగ్గ శ్రీరాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

### -ప్రత్యేక అధికారి ఎం.వి మధుసూదన్

**టీ మీడియా, ఫిబ్రవరి 19,కామేపల్లి :** విద్యార్థినులకునాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని కామేపల్లి ప్రత్యేక అధికారి ఎం . వి మధుసూదన్ .గురువారం పాత లింగాల కేజీబీసీ పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్టర్లు, రికార్డులు, స్టాక్ ను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో డైనింగ్ హాల్, కిచెన్ షెడ్ ను పరిశీలించారు.భోజనం చేస్తున్న విద్యార్థులతో మెనూ అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం కామేపల్లి మండల ప్రత్యేక అధికారి, మధుసూదన్ మాట్లాడుతూ.. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని సూచించారు. ఆహార పదార్థాలు, భోజనం వండేందుకువినియోగించే పదార్థాలుకలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని,క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. వంట గదులను శు భ్రంగా ఉంచాలని సూచించారు. పరిశుభ్రత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, వంటకు ఉపయోగించే నీరు నిలువ ఉండే నీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ, శుభ్రం చేసిన తేదీని ట్యాంక్ మీద ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సెహెచ్. స్వాతి, సిబ్బంది జ్యోతి, జమున, ఏఎన్ఎం నాగేంద్ర, భద్రమ్మ, అరుణ, సులోచన, శిరోమణి, సుమలత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## పెళ్లికి నిరాకరించిన యువతి

### - సుత్తితో దాడి చేసిన యువకుడు

**టి మీడియా ,ఫిబ్రవరి 19 , సూర్యాపేట :** సూర్యాపేట జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. తనను ప్రేమించి, పెళ్లికి నిరాకరిస్తోందని ఓ యువకుడు ప్రియురాలిపై సుత్తితో దాడి చేశాడు. దాడిలో తీవ్రంగా గాయపడిన యువతిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు

సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం లింగంపల్లికి చెందిన మహేశ్ హైదరాబాద్?లో ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. చదువుకునే సమయంలో నుతనకల్ మండలానికి చెందిన ఓ యువతితో పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్తా ప్రేమగా మారింది. 8 ఏళ్లుగా ఇద్దరూ సహజీవనం చేస్తున్నారు. ఇటీవల పెళ్లి ప్రస్తావన రావడంతో యువతి పెళ్లికి నిరాకరించింది. నెల రోజుల క్రితం పెద్దల సమక్షంలో కూర్చిపెట్టి మాట్లాడారు. అప్పటి నుంచి యువతి సూర్యాపేటలోని బంధువులు ఇంట్లో ఉంటుంది.యువతి దూరం కావడంతో మహేష్ తట్టుకోలేక పోయాడు. తనను దూరం పెడుతుందని, ఇవాళ ఉదయం యువతి ఉంటున్న స్నేహ నగర్ కాలనీ వెళ్లి ఆమెపై సుత్తితో దాడి చేశాడు. దాడిలో యువతీ తలకు బలమైన గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు యువకుడిని బయటకు తీసుకొచ్చి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దాడిలో తీవ్రంగా గాయపడిన యువతిని స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం యువతి పరిస్థితి విషమంగా ఉంది.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**టి మీడియా,ఫిబ్రవరి 19,భద్రాచలం:**భద్రాచలం పట్టణంలోని అశోక్ నగర్ కొత్త కాలనీ, ఆదర్శ నగర్ కాలనీ, జి సి సి ఆఫీస్ ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం మేజర్గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, ఐటిడిఎ పిఓ రాహుల్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.8వ వార్డు మెంబర్ పెద్దినేని లక్ష్మీ,14వ వార్డు మెంబర్ అనుముల అశోక్ మరియు జి సి సి వారి అధ్వర్యంలో రోడ్లు మరియు డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం స్థానిక డాక్టర్ తెల్లం వెంకట్రావు, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణలని 14వ వార్డు మెంబర్ అశోక్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కారం దుర్గారావు, నిట్టా రాజు, చెంచు సుబ్బారావు, సున్నం భూలక్ష్మి, సున్నం ఈశ్వరి, జగ్గా కుమారి,మండల నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షలు చేస్తున్నారు.. రిపోర్టులు ఇవ్వడం లేదు

- **తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్ సెంటర్ల పరిస్థితి**

**టి మీడియా , ఫిబ్రవరి 19,భద్రాద్రి కొత్తగూడెం :** పేద, మధ్య తరగతి ప్రజలకు సకాలంలో ఉచితంగా అధునాతన వైద్య నిర్ధారణ సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్ సెంటర్లు ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ డయాగ్నస్టిక్స్ ద్వారా ఖరీదైన అనేక రక్త పరీక్షలు ఉచితంగా అందించబడుతున్నాయి. అయితే ఇటీవల కాలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రక్త నమూనాలు (శాంపిల్స్) సేకరించబడుతున్నప్పటికీ, వాటి రిపోర్టులు సకాలంలో అందడం లేదని పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**శాంపిల్స్ హబ్‌కు చేరడంలో ఆలస్యం?**

గతంలో ఆరోగ్య కేంద్రాల నుంచి ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటల లోపే సేకరించిన నమూనాలను డయాగ్నస్టిక్స్ హబ్‌కు తరలించేవారని తెలుస్తోంది. కానీ ప్రస్తుతం రెండు రోజులకు ఒకసారి మాత్రమే శాంపిల్స్ తరలిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల నమూనాలను ఫ్రిజ్‌లో ఉంచి మరుసటి రోజు పంపిస్తున్నారనే సమాచారం కూడా ఉంది. ఇలా ఆలస్యం జరిగితే పరీక్షల ఖచ్చితత్వంపై ప్రభావం ఉంటుందా అనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా గర్భిణీలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు రిపోర్టుల కోసం రోజులు ఎదురుచూడాల్సి వస్తోందని అంటున్నారు.

**కెమికల్స్ లేక పరీక్షలు నిలిచిపోతున్నాయా?**

కొన్ని రక్తపరీక్షలు "కెమికల్ లేదు" అనే కారణంతో నిలిపివేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇది నిజమైతే, ఉచిత వైద్య సేవలపై ఆధారపడిన పేద ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారుతోంది. జిల్లా వైద్యశాఖ అధికారులు ఈ అంశంపై దృష్టి సారించి శాంపిల్స్ సకాలంలో హబ్‌కు చేరేలా చర్యలు తీసుకోవడం, రిపోర్టులు నిర్దిష్ట గడువులో అందేలా పర్యవేక్షణ చేయడం, అవసరమైన రసాయనాలు, పరికరాల లభ్యతను నిర్ధారించడం, నెలవారీ సమీక్షా సమావేశాలు నిర్వహించడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో చేయించుకుంటున్న ఉచిత రక్త పరీక్షల విషయంలో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.





## అంగన్వాడి కేంద్రాలను తనకి చేసిన సర్పంచ్

**టీ మీడియా, ఫిబ్రవరి 19 ,కొణిజర్ల:** మండల పరిధిలోని తనికెళ్ల గ్రామంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను సర్పంచ్ గడల కళావతి విద్యార్థినీ విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని తనకి చేశారు. విద్యార్థులతో మాట్లాడి ఏదైనా సమస్య ఉందా అని అడిగి తెలుసుకున్నారు. వంటకు సంబంధించిన బిల్లుల గురించి ఆలోచించకుండా మెరుగైన భోజనం వసతి కల్పించాలని తెలిపారు. స్కూల్లో ఏదైనా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రధాన ఉపాధ్యాయురాలు శైలజ కు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఝాన్సీ, పిచ్చమ్మ, కళావతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, సిపిఐ గ్రామ సెక్రెటరీ యాస వెంకటేశ్వర్లు, యాస తులసమ్మ,మురళి,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## సాంబశివరావు జ్ఞాపకార్థం బీరువా వితరణ

**వ్యవసాయ శాఖకు అందజేసిన కుటుంబీకులు**

**టీ మీడియా, ఫిబ్రవరి 19, కామేపల్లి :** సీనియర్ జర్నలిస్టు ముక్తి సాంబశివరావు జ్ఞాపకార్థం వారి కుటుంబీకులు వ్యవసాయ శాఖకు 10,000 రూపాయలు విలువచేసే బీరువాను వితరణగా అందజేశారు. ముక్తి సాంబశివరావు ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందిన సంఘటన పాఠకులకు తెలిసిందే. వారి జ్ఞాపకార్థం వారి సతీమణి జ్యోతి తండ్రి ముత్తయ్య చెల్లి విజయ లు వ్యవసాయ శాఖకు తమ వంతు సహకారంగా బీరువాను అందించాలని మానవ దృక్పథంతో వితరణగా అందజేశారు ఈ సందర్భంగా పలువురు కుటుంబీకులను సాంబశివరావు జ్ఞాపకార్థం వితరణగా అందించినందుకు అభినందించారు ఈ సందర్భంగా సాంబశివరావు తండ్రి అయిన ముత్తయ్యను వ్యవసాయ శాఖ ఏవో బి తారా దేవి ఏఈఓ వేదితలు శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా ఆయనను ప్రత్యేకించి అభినందించారు సేవా దృక్పథం కలిగిన వారు అరుదగా ఉంటారని వారిని ఆదర్శంగా తీసుకొని దాతలు ముందుకు వచ్చి వ్యవసాయ శాఖకు అవసరమైన వాటిని వితరణగా అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మా రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు

**టీ మీడియా ,ఫిబ్రవరి 19,తిరుమలాయపాలెం:**తిరుమలాయపాలెం మండలంలో ఫార్మ (ఎరువులు విత్తనాల పెస్టిసైడ్స్ రిజిస్ట్రేషన్ పై) రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ సంచాలకులు మట్టపల్లి సతీష్ మండల వ్యవసాయ అధికారి నారెడ్డి సీతారాంరెడ్డి హాజరై రైతులకు పలు సూచనలు చేసినారు.గురువారం



ఏలువారిగూడెం బీరోలు బచ్చోడు రాజారం గ్రామాలలో పర్యటించి ఫార్మా రిజిస్ట్రేషన్ పై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు మట్టపల్లి సతీష్ ఏవో నా రెడ్డి సీతారాం రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి రైతు కూడా తమ ఫార్మా రిజిస్ట్రేషన్ ని ఉంచుకుంటేనే ప్రభుత్వము నుండి అందవలసిన తెలియజేసినారు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ పరికరాలు అందించటం ప్రభుత్వ లక్ష్యం నియమావళి ప్రకారం రిజిస్ట్రేషన్ లేకుండా విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లైతే కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను ఈజీగా పొందవచ్చు అని తెలిపినారు. యూరియా పై రైతులు ఆందోళన చెందవద్దని, సెంటర్లలో ప్రస్తుతం అన్ని సెంటర్లలో యూరియా అందుబాటులో ఉన్నదని, ఆయా సెంటర్లో నుండి యాప్ ద్వారా నమోదు చేసుకొని పొందవచ్చని తెలియజేసినారు యూరియా కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఈ సందర్భంగా తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు మట్టపల్లి సతీష్ తిరుమలాయపాలెం మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారాం రెడ్డి ఆయా గ్రామాల రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆలయ ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠకు విరాళం

**టి మీడియా , ఫిబ్రవరి 19,బూర్గంపాడు:** మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ గంగా పార్వతి సమేత అగస్త్యేశ్వర స్వామి (శివాలయం) ఆలయ ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠకు బూర్గంపాడు ఉపసర్పంచ్ గుండె వెంకన్న రూ.5116 బుధవారం విరాళం అందించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది అని ఆ శివయ్య ప్రజలకు చల్లని ఆశీస్సులు అందించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దుద్దుకూరి మురళి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ముగిసిన విద్యుత్ ఉద్యోగుల

## క్రీడలు సంస్కృతిక కార్యక్రమాలు

**టి మీడియా , ఫిబ్రవరి 19,ఖమ్మం :** ఘనంగా ముగిసిన విద్యుత్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా మరియు సంస్కృతిక కార్యక్రమాలు విజయంగా పూర్తి అయినది వివిధ విభాగాలలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు రాష్ట్రస్థాయిలో ప్రకటించడం జరిగింది. బాబు నాయక్ జనరల్ సెక్రెటరీ వి. రాంబాబు గారు సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీరింగ్ ఓ.ఎం.సి. ఖమ్మం శ్రీనివాస చారి సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ ఖమ్మం ఆపరేషన్ రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ ఆఫీసర్ ఎన్ జగన్నాథం ఏ.ఇ డి.ఈలు వి.కృష్ణారావు నాగరత్నం సి.హెచ్. రామకృష్ణ భక్త రామదాసు కళాక్షేత్రం నందు జరిగిన సభ ప్రసంగించారు. అనంతరం బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం జరిగింది ఈ బహుమతులు ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతిలో సాంస్కృతిక కార్యక్రమంలో గెలుపొందిన పురుషులు, మహిళా క్రీడాకారులకు వివిధ విభాగంలో సత్కరించి బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది దీనికి న్యాయ నిర్ణేతలుగా అద్దేపల్లి వెంకట శివరామకృష్ణ శాస్త్రి, సురభి కొండలరావు సింధూరి కంబాల శ్రీనివాసరావు వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలో అవుట్ డోర్ సెక్రెటరీ పి.వి. అప్పారావు, ఇండోర్ సెక్రెటరీ అశోక్ కోశాధికారి, సాంస్కృతిక సెక్రటరీ డి. సాంబశివరావు, మహిళా ప్రతినిధి జి.కవిత, సురేష్, సురేందర్ రెడ్డి, ఓవరాల్ టోర్నమెంట్ ఇంచార్జ్ గుడిమెట్ల మధు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ధైర్యసాహసాలకు మారుపేరు చత్రపతి

నినాదాలు చేశారు. అనంతరం అక్కడి నుండి ప్రధాన వీధుల గుండా శోభయాత్రను నిర్వహించారు. టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఏరియాను చత్రపతి శివాజీ చౌరస్తాగా నామ కరణం చేశారు. శివాజీ చౌక్ వద్ద కాషాయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ,ప్రతి ఒక్క యువకుడు ఛత్రపతి శివాజీ చరిత్రను తెలుసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. దేశం కోసం, ధర్మం కోసం, ఛత్రపతి శివాజీ చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుండే రామాయణం, మహాభారతం, ఛత్రపతి శివాజీ జీవిత చరిత్రలను తెలియజేయాలన్నారు. అప్పుడే ధర్మం, దేశం అలాగే స్త్రీల పట్ల గౌరవం పెరుగు తుందన్నారు. శివాజీ విగ్రహం ఏర్పాటు కోసం పట్టణ ప్రముఖులు తమవంతుగా సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో చత్రపతి యువసేన అధ్యక్షులు దుగ్గి బ్రహ్మతేజ, సూత్రపు నాగభూషణం, మారేష్. వెంకటేశ్వర్లు,రవి కుమార్, భాను ప్రకాష్, నిఖిల్, నరేష్, సాంబ, లోకేష్ చారి, రమేష్, శివప్రసాద్ పాల్గొన్నారు.

## బీటీపీఎస్ ఎదుట కాంట్రాక్టు కార్మికుల ధర్నా

కాంట్రాక్టర్‌తో మాట్లాడి సోమవారంలోగా వేతనాలు చెల్లించే విధంగా చూస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కాంట్రాక్టు కార్మికులు గద్దల శ్రీను, కొడిశాల రాములు, సత్రంపల్లి సాంబశివరావు, సత్యనారాయణ, సారిక, ఎగిడి రవి, భిక్షపతి, నాగరాజు, సూర్య, రమేశ్, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## క్యాంటీన్ లేదు ఫీడర్ క్యాంటీన్ రాదు

చిన్న స్థాయి లిమిటెడ్ కంపెనీలు కూడా ఉద్యోగులకు రెండు పూటలా క్యాంటీన్ సదుపాయం కల్పిస్తుంటే, వేల కోట్ల టర్నోవర్ ఉన్న సంస్థలో ఒక్క పూట కూడా క్యాంటీన్ సౌకర్యం లేకపోవడం విచారకరం అంటున్నారు.ప్రస్తుతం జీఎం కార్యాలయం, సివిల్ కార్యాలయం, ఏరియా వర్క్ షాప్ నూతన భవనాల్లో పని చేస్తున్నాయి. త్వరలో ఎస్ అండ్ పీసీ కార్యాలయం, ఎం వి టి సి, ఆర్ సి హెచ్ పి విభాగాలను కూడా అక్కడికే తరలించనున్నారు. మొత్తం సుమారు 400 మంది ఉద్యోగులు అక్కడ విధులు నిర్వర్తించనున్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఉద్యోగులు ఒకే ప్రాంగణంలో పనిచేస్తున్న నేపథ్యంలో ఒక కేంద్ర క్యాంటీన్ ఏర్పాటు చేస్తే అందరికీ అందుబాటులో ఉండి ప్రయోజనం చేకూరుతుందని కార్మికులు కోరుతున్నారు. క్యాంటీన్ అనేది విలాసం కాదని, కనీస అవసరం అన్నారు. ఫైళ్ల పేరుతో కాలయాపన చేయకుండా సాధ్యమైనంత త్వరగా జీఎం కార్యాలయంలో శాశ్వత క్యాంటీన్ ఏర్పాటు చేసి ఉద్యోగుల సంక్షేమాన్ని పరిరక్షించాలని యాజమాన్యాన్ని కార్మికులు కోరుతున్నారు.